# రాష్ట్రంలో కాంగ్రెస్ తుగ్లక్ పాలన

రాజగృహలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

- 11 నెలలైనా హామీలు అమలు ఎక్కడ?
- పథకాల అమలుపై శ్వేత పత్రం విడుదల చేయాలి..
- డిసెంబర్ 14 వరకు కాంగ్రెస్ ప్రజా వంచన దినాలు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, నవంబర్ 12: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తుగ్లక్ పాలన కొనసాగిస్తున్నదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. మంథనిలోని రాజగృహలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో 420 పథకాలను 100 రోజుల్లో అమలు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్.. 11 నెలలు గడుస్తున్నా అమలు చేయడం లేదని విమర్శించారు. 420 హామీల పేరుతో ప్రజలను నయవంచనకు గురి చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తి చెందుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో ఎదురైన సంఘటనే ఇందుకు నిదర్శనమని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డిని చూసి ప్రజలు నవ్వుతున్నారని.. కొడంగల్‌లో అధికారులను ప్రజలు కొడుతుంటే ఆయన మాత్రం ఏదో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం మినహా, ఇప్పటి వరకు ఏ ఒక్క పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉన్న మంత్రి శ్రీధర్‌బాబు సొంత నియోజక వర్గానికే ఇప్పటి వరకు పథకాలు అమలు కాకుంటే రాష్ట్రంలోని ప్రజలకు ఎక్కడ పథకాలు అందుతాయన్నారు. ప్రభుత్వ పాలనపై ఈ నెల 14 నుంచి డిసెంబర్ 14వరకు కాంగ్రెస్ ప్రజా వంచన దినాలు పేరుతో నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. నెల రోజుల పాటు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టడం జరుగుతుందని, ఈ నిరసన కార్యక్రమాలకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గంలోని ముఖ్యనాయకులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, గీతాభాయి, పొన్నం రాజేశ్వరీ, సౌజన్య, స్వప్న, పూదరి సత్యనారాయణగౌడ్, ఆరెపల్లి కుమార్, మంథని లక్ష్మణ్, మాచీడి రాజుగౌడ్, ఎక్కటి ఆనంతరెడ్డి, మిర్యాల ప్రసాద్‌రావు, బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, వేల్పుల గట్టయ్య, లస్మ య్య, తిరుపతి పాల్గొన్నారు.

## రేపటి నుంచి కాంగ్రెస్ ప్రజా వంచన దినాలు

మంథని, నవంబర్ 12: ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను నయవంచనకు గురి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో గురువారం నుంచి కాంగ్రెస్ ప్రజా వంచన నిరసన కార్యక్రమాలను ఆ పార్టీ నాయకులు చేపట్టనున్నారు. ఈ నెల 14న మంథనిలోని గాంధీచౌక్‌లో కార్యక్రమాన్ని పుట్ట మధూకర్ ప్రారంభించి సమావేశాన్ని నిర్వహించనున్నారు. 17న పల్మెల, 20న కమాన్‌పూర్, 23న మహాముత్తారం, 26 న ముత్తారం, 29న మహాదేవపూర్, డిసెంబర్ 2న రామగిరి, 5న మల్హార్, 7వ తేదీన కాటారం మండలాల్లో సమావేశాలను నిర్వహించనున్నారు. 9న మంథనిలోని అంబేద్కర్ చౌరస్తాలో ముగింపు సమావేశాన్ని పుట్ట మధూకర్ నిర్వహించనున్నారు. దాదాపు నెల పాటు నిర్వహించే ఈ కాంగ్రెస్ ప్రజా వంచన దినాల నిరసన కార్యక్రమాల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అమలుకు నోచుకోని 420 పథకాలతో పాటు ఇతర సమస్యలపై ప్రసంగించి ప్రజలను చైతన్యవంతులను చేయనున్నారు.

## పరిహారం ఇప్పించండి..

కలెక్టరేట్ లో వృద్ధురాలు అమృతమ్మ

పెద్దపల్లి, నవంబర్12: ఇల్లు కాలిపోయింది... పరిహారం ఇప్పించాలంటూ ముత్తారం మండలం ఖమ్మంపల్లికి చెందిన తీర్థాల అమృతమ్మ కలెక్టరేట్ ఎదుట తన గోడు వెళ్లబోసుకుంది. నాలుగు నెలల క్రితం ఇల్లు ప్రమాదవశాత్తూ కాలిపోగా, 30వేల దాకా నష్టం వాటిల్లిందని తెలిపారు. అధికారులు పంచనామా చేశారని, కానీ పరిహారం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ముత్తారం తహసీల్దార్‌ను వివరణ కోరగా, బిల్లు చేసి పంపించాం. త్వరలోనే వస్తుందని చెప్పారు.

## ఓదెల మల్లన్నకు పూజలు

ఓదెల, నవంబర్ 12: ఓదెల మల్లికార్జునస్వామి ఆలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వేణు మంగళవారం దర్శించుకున్నారు. స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈఓ సదయ్య స్వామి వారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం తహసీల్ కార్యాలయాన్ని సందర్శించారు. రెవెన్యూ అధికారులతో సమీక్ష జరిపారు. ఓదెలలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. తహసీల్దార్ యాకన్న, ప్యాక్స్ సీఈఓ గోలి అంజిరెడ్డి, రెవెన్యూ ఉద్యోగులు ఉన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 12 : రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి శివారులోని పేకాట స్థావరంపై మంచిర్యాల టాస్క్‌ఫోర్స్ సీఐ రమేశ్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం మెరుపు దాడి చేశారు. పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎసై రాజేశ్, గోదావరిఖని-2 టౌన్ పోలీసులు స్థావరంపై దాడి చేసి పేకాడుతున్న 9మందిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పరారైనట్లు పోలీసులు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ. 71వేల నగదు, 9 సెల్‌ఫోన్లు, నాలుగు బైకులు స్వాధీనం తీసుకున్నారు. పట్టుబడినవారిలో అదే గ్రామానికి చెందిన గాండ్ల సంపత్, మహమ్మద్ జహంగీర్, బీరుకు సమ్మయ్య, బీరుక రమేశ్, తోడేటి రమేశ్, తోడేటీ శ్రావణ్, గుంజపడుగుకు చెందిన గుర్రాల తిరుపతి, గోదావరిఖని తిలకనగర్‌కు చెందిన మహమ్మద్ రఫీ, కసిరెడ్డి నర్సింహులు ఉన్నారు.

# ఎన్టీపీసీ ద్వంద్వ వైఖరిపై బీఆర్ఎస్ పోరాటం

- నిర్వాసితుల జీవితాలను చీకటిమయం చేసిన సంస్థ
- దుకాణ సముదాయాన్ని వినియోగంలోకి తేవాలి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

దుకాణ సముదాయంను వినియోగంలోకి తేవాలని నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్, బీఆర్ఎస్ నాయకులు

జ్యోతినగర్, నవంబర్ 12: రామగుండం ఎన్టీపీసీ యాజమాన్యం ప్రభావిత గ్రామాలపై అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరికి నిరసనగా భూ నిర్వాసితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటానికి సిద్ధమైందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. ఎన్టీపీసీలో మంగళవారం ఆయన విలేకరలతో మాట్లాడారు. దేశానికి వెలుగు అందించేందుకు ఎన్టీపీసీకి భూములను త్యాగం చేసిన నిర్వాసితులకు యాజమాన్యం చేసింది ఏమీ లేదన్నారు. ఉద్యోగాల కల్పన, అభివృద్ధి, ఉపాధి కల్పించడంలో విఫలమైన ఎన్టీపీసీ నిర్వాసితుల జీవితాలను చీకటిమయం చేసిందని ఆరోపించారు. ఎన్టీపీసీ ఈ నెల 29న 2400మెగావాట్ల ప్రాజెక్టుకు చేపట్టనున్న ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా వారం ముందు నుంచే తిరుగుబాటుకు బీఆర్ఎస్ కదం తొక్కనున్నట్లు తెలిపారు. స్థానిక మేడిపల్లి సెంటర్‌లో చిరు దుకాణాలను కోల్పోయి రోడ్డునపడ్డ వారి దుకాణాలకు స్థలం ఇవ్వలేదన్నారు. నిర్వాసితులకు న్యాయం చేసే దాకా తమ పోరాటం ఉంటుందన్నారు.

**విక్రయ దుకాణాలను వినియోగంలోకి తీసుకురండి**

ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో ఉన్న పట్టణ వీధి విక్రయదారుల సముదాయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటిచందర్ అన్నారు. దుకాణ సముదాయాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. చిరు వ్యాపారుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన రూ.50లక్షల నిధులతో విక్రయదారుల సముదాయాన్ని నిర్మించినట్లు గుర్తుచేశారు. నేడు దుకాణాలు వినియోగంలో లేకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నట్లు తెలిపారు. కూల్చివేతలతో రోడ్డున పడ్డ చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయంగా ఈ దుకాణాలను కేటాయించాలని సూచించారు. ఇక్కడ డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, బాదె అంజలి, నాయకులు బుర్ర శంకర్‌గౌడ్, ఈదునూరి పర్వతాలు, నారాదాయణదాసు మారుతి, మెట్టుపల్లి అనిల్‌రావు, వీరాలాల్, చందు, వొల్లాల మల్లేశం, తోకల రమేశ్, ఈదునూరి శంకర్, కిరణ్, వెంకటేశ్ ఉన్నారు.

## మిల్లులకు సన్న వడ్లు విక్రయించవద్దు

మంథని : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

ధర్మారం,నవంబర్ 12: రైతులు వాన కాలంలో పండించిన సన్న వడ్లను రైస్ మిల్లులకు విక్రయించి నష్టపోవద్దని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఎర్రగుంటపల్లిలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ధర్మపురి నియోజకవర్గంలో మిగిలిపోయిన రైతులకు రూ.2 లక్షల రుణాలను మాఫీ చేయించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఎర్రగుంటపల్లి రైతుల కోరిక మేరకు బొమ్మారెడ్డిపల్లి శివారులోని ప్రభుత్వ సర్వే నంబర్ 679లో స్థలాన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కేటాయించినట్లు వెల్లడించారు. బొమ్మారెడ్డి పల్లి, నర్సింగాపూర్, ఖిలా వన పర్తి శివారులోని రెవెన్యూ భూములను పూర్తిస్థాయిలో సర్వే చేయించి మిగులు భూములను నిరుపేదలకు పంపిణీ చేసేలా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీవో శ్రీమాల, ధర్మారం ఏఎంసీ చైర్మన్ లావుడ్యా రూప్లా నాయక్, వైస్ చైర్మన్ అరిగె లింగయ్య, పీఏసీఎస్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు, డైరెక్టర్లు కాంపెల్లి రాజేశం,జనగామ తిరుపతి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ కొడారి హన్మయ్య, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

మంథని/మంథని రూరల్, నవంబర్ 12: మంథని పీఏసీఎస్ ఆధ్వర్యంలో గంగాపురి, అంగుళూర్ వరి ధాన్యం కేంద్రాలను మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేశ్ రెడ్డి, శ్రీపాదకాలనీ, మండలంలోని కన్నాల, ఖానాపూర్, సర్జపల్లి, వెంకటాపూర్ కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్ రెడ్డి, డైరెక్టర్లు పెద్దిరాజు ప్రభాకర్, దాసరి లక్ష్మి మొండయ్య, ఉడుత మాధవి పర్వతాల్ యాదవ్, సిరిమూర్తి ఓదెలు, గడ్డం పోచం, దేవళ్ల విజయ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు వీకే. రవి, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర, కొట్టె పద్మ రమేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐయిలి ప్రసాద్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలిసి పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష

## కోరుట్ల పాదయాత్రలో దాసరి ఉష

పెద్దపల్లి, నవంబర్12: కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేపట్టిన పాదయాత్రలో బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గం నాయకురాలు దాసరి ఉష పాల్గొన్నారు. మంగళవారం కోరుట్లలో ఎమ్మెల్యేతో కలిసి ఆమె పాదయాత్ర చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## 'మధూకర్ కుటుంబంపై చిన్నచూపెందుకు?'

మంథని, నవంబర్ 12: మంథని మధూకర్ కుటుంబాన్ని పరామర్శించే సమయం మంత్రి శ్రీధర్‌బాబుకు లేదా అని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి మంథని లక్ష్మణ్, బీఆర్ఎస్‌వై మండల అధ్యక్షుడు కొండ రవీందర్ అన్నారు. మంథని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం వారు మాట్లాడారు. దళిత బిడ్డ మంథని మధుకర్ మరణాన్ని రాజకీయంగా వాడుకొని శ్రీధర్‌బాబు గద్దెక్కారని, అతని తల్లి చనిపోయి 11 రోజులు గడిచినా ఆ కుటుంబాన్ని పరామర్శించే సమయం మంత్రి శ్రీధర్ బాబుకు దొరకడం లేదా..?అని ప్రశ్నించారు. మధుకర్ తల్లి చనిపోయినప్పటి నుంచి రెండు సార్లు మంత్రి శ్రీధర్‌బాబు మంథని నియోజక వర్గంలో పర్యటించారని, అతని తమ్ముడు శ్రీను బాబు సైతం పర్యటించారన్నారు. ఖానాపూర్ వెళ్లి మంథని మధుకర్ కుటుంబాన్ని పరామర్శించలేదని మండిపడ్డారు. .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు పది మందికి పైగా ఇసుక లారీలు ఢీ కొని చనిపోయారని వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 20 లక్షల చొప్పున ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వెల్పుల గట్టయ్య, మంథని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కడారి సంపత్, నాయకులు జంజర్ల శేఖర్, ఎరుకల రవిలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, Aleti Srinivas, S/o. Aleti Raji Reddy (Old Name), H.No. 8-7-297/2/2, Flat No-A2, Sri Vinayaka Towers, Hanumannagar, Karimnagar Town & Dist, TS. My Name was changed to Aleti Srinivas Reddy, S/o. Aleti Raji Reddy (New Name)
NTK-335393

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

## వేంనూర్‌లో గ్రామసభ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

పాలకుర్తి, నవంబర్11: ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ వేంనూర్‌లో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా గ్రామస్తులు వన భోజనాలు ఏర్పాటుచేసి, గ్రామ సమస్యలపై సభ నిర్వహించారు. ఎల్లంప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయి, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో నష్టపోయిన వేంనూర్ గ్రామస్తులకు త్వరలోనే రూ.22కోట్లు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ మంజూరీ చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మక్కాన్ సింగ్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, కన్నాల సింగిల్‌విండో చైర్మన్ బయ్యపు మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గంగాధరి రమేశ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓసీపీ-2లో కేబుల్ చోరీ?

రామగిరి నవంబర్ 12 : ఆర్జీ-3 డివిజన్ లోని ఓసీపీ-2 ప్రాజెక్టు లో వరుస చోరీలు జరుగుతున్నాయని, దొంగలు విలువైన వస్తువులను ఎత్తుకెళ్లుతున్నట్లు తెలిసింది. మంగళవారం ఇదే ప్రాజెక్ట్‌లోని 703 స్పెడర్ ఓబీ కన్వేయర్ బెల్ట్ సిగ్నల్ 12-కోర్ కేబుల్ సుమారు 120 మీటర్లు చోరీకి గురైనట్లు తెలిసింది.. ఈ కేబుల్ విలువ రూ. 2 లక్షలు ఉంటుందని అంచనా. ఈ కేబుల్ ఉన్న పరిసర ప్రాంతాల్లో మూడు షిఫ్టులలో మొదటి షిఫ్ట్ సెక్యూరిటీ సిబ్బందిని విధులకు కేటాయించక పోవడంతో పర్యవేక్షణ లోపంతో చోరీ జరిగినట్లు తెలిసింది. ఇదే విషయంపై ఆర్జీ -3 సెక్యూరిటీ అధికారిని వివరణ కోరగా మీకు తెలిసిందే రాయండి అంటూ సమాధానం దాటవేశారు.

## బాధిత కుటుంబానికి సాయం

రామగిరి, నవంబర్ 12: రత్నాపూర్ జీపీ పరిధి రాంనగర్‌లో గడ్డం కనకయ్యకు గ్రామస్తులంతా కలిసి మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల కనకయ్య భార్యతోపాటు అత్త విద్యుదాఘాతంతో సజీవ దహమైన సంఘటన విధితమే. పల్లె ప్రతిమ పీవీ రావు, అల్లి రమేశ్ తదితరులు కలిసి తమ వంతుగా రూ.13,516ల నగదును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బండి సారయ్య, కొవ్వూరి సురేష్, సందెవేన కుమార్, సోమారపు కనకయ్య, పిట్ల రవి, వొడ్నాల పాల్గొన్నారు.

## ఓసీపీ-2 కార్మికులకు అవగాహన

రామగిరి, నవంబర్ 12ః సింగరేణి ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-2 గనిలో మంగళవారం మధుమేహంపై అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని ఓసీపీ-2 ఉద్యోగులకు నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా రామగుండం ఏరియా వైద్యులు డా.పద్మ హాజరై మధుమేహంపై అవగాహన కల్పించారు. మధుమేహం వ్యాధి బారిన పడడానికి ఉన్నవారంతా క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ రామారావు, కార్మిక సంఘాల నాయకులు రామచంద్రారెడ్డి, రామిళ్ల మనోహర్, అధికారుల సంఘం నాయకులు నాగేశ్వరరావు, భద్రతా అధికారి ఆసిఫ్ యాసిన్, సంక్షేమాధికారి మురళి తదితరులున్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది

## రెవెన్యూ సిబ్బందికి భద్రత కల్పించాలి

పెద్దపల్లి,నవంబర్12: రెవెన్యూ సిబ్బందికి భద్రత, ఆత్మస్థైర్యాన్ని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు డీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లాలో రెవెన్యూ సిబ్బంది, కలెక్టర్‌పై జరిగిన దాడిని ఖండి స్తూ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ దాసరి వేణు సంఘీభా వం తెలిపారు. అనంతరం ట్రెస్సా జిల్లా కమిటీ తరపున రెవెన్యూ సిబ్బంది డిమాండ్లను వివరిస్తూ కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ట్రె స్సా అసోసియేట్ అధ్యక్షుడు రాజ్ కుమార్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు వకీల్, పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ మహేశ్, పెద్ద ఎత్తున రెవెన్యూ అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ఉద్యోగులపై దాడి అమానుషం**

వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఉద్యోగుల పై దాడి అమానుషమని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ అన్నారు. కలెక్టర్, ఉద్యోగులపై దాడిని ఖండిస్తూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయం లో కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశా రు. అనంతరం కలెక్టర్ కోయ శ్రీ హర్షను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. జేఏసీ సెక్రటరీ జనరల్ తూమ్ రవీందర్, టీజీవో కార్యదర్శి బ్ర హ్మానందరెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు కొమురయ్య, పట్టణ కార్యదర్శి ప్రవీణ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు అనిత, టీజీవోస్ ఆర్గనై జ్ సెక్రెటరీ శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను తొలగించాలి

కోల్‌సిటీ, నవంబర్ 12: నగరంలోని దుర్గానగర్, ఇందిరానగర్, మార్కండేయ కాలనీలో ప్రధాన నాలాపై నిర్మించిన ఫంక్షన్ హాళ్లు, ఇతర భవనాలను తొలగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం కమిషనర్ జే అరుణ శ్రీలకు ఫిర్యాదు చేశారు. 30 నుంచి 40 ఫీట్ల వరకు ఉన్న ప్రధాన నాలా ఇప్పుడు కేవలం 5 ఫీట్లకు కుచించుకుపోయి, ఎన్నో అక్రమ కట్టడాలు వెలిశాయని పేర్కొన్నారు. 2016లో అప్పటి పాలక వర్గం నాలాపై అక్రమ నిర్మాణాలు గుర్తించి తొలగించాలని తీర్మానించిందని, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. కల్యాణ్‌నగర్ నుంచి మార్కండేయ కాలనీ, దుర్గానగర్‌లలో వందల సంఖ్యలో నిర్మాణాలు ప్రధాన నాలాపైనే ఉన్నాయని పేర్కొన్నారు. నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

## కుల గణనకు సహకరించాలి

రామగిరి, నవంబర్ 12: కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంథని డీఎల్పీవో కొమ్మెర సతీశ్ కోరారు. నవాబ్‌పేట, బేగంపేటలో సర్వే తీరును తనిఖీ చేశారు. ఎంపీడీవో శైలజా రాణి, ఎంపీవో దేవరకొండ రమేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పల్లె అనిత, శార ద, డిప్యూటీ తహసీల్దార్ రుద్రంబట్ల మానస, ఏవో చిందం శ్రీకాంత్, ఆర్‌ఐలు మహేశ్, నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టె స్వరూప, వాసవి, రాసపల్లి లక్ష్మణ్ తదితరులు సర్వే పనులను పరిశీలిస్తున్నారు.

**కొనసాగుతున్న సర్వే...**

పెద్దపల్లి రూరల్, నవంబర్ 12: పెద్దపల్లి మండలంలోని 30 గ్రామాల్లో ఇంటింటి సర్వే కొనసాగుతున్నది. మండలంలో మంగళవారం వరకు 6,649 కుటుంబాల సర్వే పూర్తి చేశారు. రాగినేడులో ఎంపీడీవో శ్రీనివాస్, బొంపల్లిలో ఎంపీవో ఎండీఫయాజ్ అలీ సర్వేను పరిశీలించారు.

## విచారణ జరిపించాలి

సుల్తానాబాద్ రూరల్, నవంబర్ 12: గర్రెపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో భూమి కొనుగోలులో జరిగి న అవకతవకలపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగళ్లపల్లి రాజ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

జ్యోతినగర్, నవంబర్ 12: ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టులో భూ నిర్వాసితుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎన్టీపీసీ భూ నిర్వాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు ఎన్టీపీసీ ఏజీఎం హెచ్‌ఆర్‌కు వినతిపత్రం అందజేశారు.

## విద్యార్థినుల అస్వస్థతపై విచారణ

ముత్తారం, నవంబర్ 12: ముత్తారం కేజీబీవీలో ఇటీవల 54 మంది విద్యార్థినులు ఒకేసారి అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. కాగా ఈ ఘటనపై కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు జడ్పీ సీఈవో కాసర్ల నరేందర్, డీపీవో వీరబుచ్చయ్య, డీఎల్పీవో సతీశ్, జిల్లా వైద్యాధికారి అన్నప్రసన్న, జీపీడీవో కవిత కేజీబీవీని మంగళవారం సందర్శించారు. ముందుగా పరిసరాలను పరిశీలించారు. అనంతరం అస్వస్థతకు గురైన, ఇతర విద్యార్థులను విచారించి వివరాలు సేకరించారు. ఉపాధ్యాయులను కూడా విచారించిన అధికారులు వివరాలు నమోదు చేసుకున్నారు. కలెక్టర్ కు నివేదించనున్నట్లు వారు తెలిపారు.

## ఆరోగ్య కేంద్రం సందర్శన

ముత్తారం, నవంబర్ 12: ముత్తారం పీహెచ్‌సీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్నప్రసన్న సందర్శించారు. హాస్పటల్ పరిసరాలు పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. రోజువారి ఓపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్ట మొదటిసారిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడంతో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు తన యొక్క సిబ్బందితో కలిసి శాలువా